సోకులకే శ్రీకార. చుట్టుకున్న చి\[?\]ద్దానికి-
సిరిమల్లెల అభిషే ం
మమతలన్నీ ము టగట్టిన మారాణికి-
ముద్దులే పారితోషి కం...

తనే లిరిక్స్ రాసి, ట్యూ న్ కట్టుకుని పాడుకున్న శ్రీకాం త్ని చూసి ముసి ముసి నవ్వులు ,ివ్వింది నవ్య.

''ఏంటోయ్! అలా నవ్వుతావు,

## అడల్ట్స్ ఓన్లీ కథ!

బాలేదా పాట! ఇదే పాట ఏ ). ఆర్. రెహమాన్‌కో ఇస్తే బ్రహ్మాండమైన మ్యూజిక్ ఇచ్చి అదర ట్టేస్తాడు. ఏదో నా రాత బాలేక ఇలా ఉండిపోయానుగానీ, లేకు నే వేటూరికి ఎక్కువ, ఆత్రేయకి తక్కువ అయ్యేవాణ్ణి'' అన్ డు షర్ట్ బటన్స్ కుడుతూ కూర్చున్న నవ్యని చూస్తూ శ్రీకాంత్.

''మరి ఆ ఉద్యోగం మానేసి టల రచయితగా సెటిలవ్వకూడదూ. హాయిగా చెన్నయ్ వెళ్ళే వాళ్ళం. మురిపెంగా భర్త వంక చూస్తూ అంది.

''మరే! అదే ఆలోచిస్తున్నా, రే... సరేగానీ.. అయ్యిందా! త్వరగా అన్నం వడ్డించు, ఆఫీస్‌కి టైం వుతోంది''

''ఈరోజు వడ్డన డ్యూటీ నా కాదు. పెద్దక్క వడ్డించాలి.'' అంది నవ్య.

''భర్తకి వడ్డించేపుడు డ్యూట ేమిటే నీ మొహం... నడు..నడు..నాకు నువ్వే వడ్డిం ). అయినా వంటకి డ్యూటీ పెట్టుకుని నే రు కోడళ్ళూ చేస్తున్నారు. బానే వ ది. కానీ ఈ వడ్డనలకి కూడా డ్యూటీ లేమిటే...''

''వెళ్ళి మీ అమ్మగారినే అడగండి. నాకేం తెలీదు'' మూతి సున్నాలా చుట్టి అంది నవ్య.

''బాప్‌రే బాప్! అలా నీ ము తి చూస్తే, నాకు మూడొచ్చి చస్తు దే బాబూ! ఈ టైంలో నాకు మూడ్ తెప్పి చకు'' అన్నాడు గబగబా షూస్ వేసుకుంటూ.


నవ్య జడ విసురుగా వెనక్కి వేసుకుంటూ చరచరా వంటింట్లోకి నడిచింది.

★★★

''డార్లింగ్... నేను రెడీ! కమాన్ వడ్డించు.'' అన్నాడు చేతులు కడుక్కుని వచ్చి డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చుంటూ.

నెయ్యి వేడి చేసుకుని వచ్చింది నవ్య.

డిషెస్ అన్నీ మూతలు తీసి చూస్తూ..''అరే! అన్నీ నాకిష్టమైనవే. ములక్కాడ కూర, అరటికాయ వేపుడు, చల్లచారు..వావ్'' అన్నాడు నవ్య నడుం చుట్టూ చెయ్యి వేస్తూ.



## ముచ్చట రజనీశకు కల — జలకాలాటలలో!

''అరెరె! వదలండీ! ఎవర  నా వస్తారు'' అంది నవ్య  య్యి తీసేస్తూ.

''అబ్బ! ఇదొకటీ ఈ జా  ంట్ ఫ్యామిలీలో. దేనికీ  చ్ఛ వుండి చావదు'' గొణిగాడు శ్రీకాంత్.

''ష్... ఎవరైనా వింటే బా  ండదు.'' అంది నవ్య మెల్ల గా.

''ఖర్మ! మాట్లాడ్డానికి కూ  స్వేచ్ఛ లేదు'' అంటూ  సుక్కున్నాడు.

ఈలోగా సత్యవతి వచ్చి న  చేతిలో గిన్నెలాక్కుంటూ .. ''నవ్యా! నువ్వెళ్ళు. నేను వడ్డిస్తాలే. ఈ  రోజు వడ్డన డ్యూటీ నాది క దా.'' అంది.

నవ్యకి ఏం చెప్పాలో తెలీక  కాంత్ వంక చూసింది.

''వదినా! పర్లేదు. వడ్డించన  నువ్వెళ్ళి రెస్ట్ తీసుకో'' అ  న్నాడు.

''అబ్బో! అలా వద్దయ్యా  బూ! డ్యూటీ అంటే డ్యూటీనే. మళ్ళీ మీ అమ్మగారు నా మీద గొణుగు  రు. నాకెందుకా రుసరుస ..''

''అసలీ డ్యూటీలేంటో,  మాటలేంటో..'' అని వి  క్కుని గబగబా అయ్యిందనిపించాడు భోజన

నవ్య బిక్కమొహం వేసుకు  లోపలికి వెళ్ళిపోయింది.

★★★



మాధవరావు, జానకమ్మల  నలుగురు కొడులు, ఇద్దరు కూతుళ్ళు.

అందరికీ పెళ్ళిళ్ళయిపోయ  యి. ఆఖరి కొడుకు శ్రీకాం  త్‌కి ఈమధ్యే పెళ్ళయింది. అతని  కాస్త హుషారెక్కువ.

కొత్త జంట, కొత్త సరదాల  జాయింట్ ఫ్యామిలీలో అవన్నీ నడవవు.

శ్రీకాంత్‌కి ఎన్నో చిలిపి కో  లు. భార్యతో కల్సి బాత్రూంలో రొమాంటిక్ బ  క్ చెయ్యాలనీ, తను అన్నం వడ్డిస్తూంటే నడుంపై  ల్లాలనీ, ఆరుబయట వెన్నెల్లో డాబా మీద పడుకో  నీ, తలంటు పోయించుకోవాలనీ... ఇలా..  చిన్న చిన్న చిలిపి కోరికలు చాలా వున్నాయి.

అయితే, అందరూ కల్సివు  టే జాయింట్ ఫ్యామిలీ వల్ల అత  కోరిక ఏదీ తీరలేదు ఇంతవరకూ.

అందరికీ కలిపి ఒకటే బాత్  రూం.

ఇక ఇద్దరూ కలిసి జలకాలా  నికి టైం ఏది? పైగా, ఏది చెప్పి  నా నవ్యకి, 'అమ్మో! అత్తమ్మ తిడ  తుంది', 'అమ్మో! మామయ్య  తిడ తారు' అంటూ వాపోతుంది.

ఛ...ఛ... దేనికీ స్వేచ్ఛ లేకు  డా పోయింది, ఇక నా కోరికలు తీ  రేదెలా? అనుకున్నాడు శ్రీకాంత్

బెడ్‌రూమ్స్ అయితే వేరే వున్నాయి కనుక, వాళ్ళ రొమా  న్స్ కేవలం బెడ్‌రూమ్ వరకే పరిమితం అయిపోయింది.

అది చాలా బాధగా వుంది శ్రీ  కాంత్‌కి.

తను నవ్యని ఎక్కడంటే అక్క  డ, ఎప్పుడంటే అప్పుడు ముద్దుపెట్టుకోవాలి, సరసంగా మాట్లాడుకోవాలి, చిన్న చిన్న ముద్దుముచ్చట్లుం డాలి... అనుకునే శ్రీకాంత్ కోరిక ప్రస్తుతం ఆ ఇంట్లో తీరడం లేదు.

నవ్యకి కూడా అలాంటి సరదాలున్నా, నలుగురూ తిరిగే ఇల్లని పూ  టోంది.

సాయంత్రం ఆఫీస్ నుంచి వచ్చేటప్పుడు పూలు తీసుకువద్దామంటే-

''బావుండదండీ! నలుగురున్న ఇల్లు కదా! అక్కయ్యలు పెట్టుకోకుండా  పెట్టుకుంటే బావుండదు.'' అంటుంది.

''కాస్త తలంటవోయ్ షాంపూతో'' అంటే-

''ఛ... ఎవరైనా చూస్తే బావుండదు'' అంటుంది.

స్వీట్ ప్యాకెట్ తెచ్చి తినమంటే, ''అబ్బా! ఇలా, రూమ్‌లో దొంగతనంగా తినాలా'' అంటుంది.

'ఛ! ఇక జీవితంలో నా కోరికలేవీ తీరవేమో! భార్యతో రొమాన్స్ కలేనా...!' అనుకొని తెగ బాధపడిపోతూ ఫీలయిపోయాడు.

నవ్య సరేసరి! అయినా ఆమె బయటపడేది కాదు.

★ ★ ★

కనీసం ఏదైనా పెళ్లి ప్రోగ్రామ్ వున్నా సరిపోయేది. ఇంట్లో అందరూ వెళ్ళేవారు.

అప్పుడు నవ్యా, తనూ ఫ్రీగా ఉండొచ్చు అనుకున్నాడు శ్రీకాంత్. ఆ అవకాశం కూడా రాలేదు ఆర్నెల్లయినా.

శ్రీకాంత్ చిలిపి కోరికలు తీరని కోరికలుగా అలానే ఉండిపోయాయి.

ఆఫీస్‌లో అతని కొలీగ్ దిలీప్‌కి తన బాధని వెళ్ళగక్కాడు.

దిలీప్ ఓ చక్కని ఐడియా ఇచ్చాడు శ్రీకాంత్‌కి.

ఆ రాత్రి వైస్రాయ్‌లో డిన్నర్ చేశాడు శ్రీకాంత్ డబ్బులతో దిలీప్.

## సా...సా...సొనాలీ

ఇండస్ట్రీలో సొనాలీకి ఎంత పాపులారిటీ వుందో అందరికీ తెల్సిందే! మరి సొనాలీ చెప్పిన లేటెస్ట్ ముచ్చట్లేమిటంటే...

★ 'హమారా దిల్ ఆప్‌కే పాస్ హై'లో నా పాత్ర చాలా మంచిది. అవార్డ్ వచ్చినందుకు నేనెంతో హాపీగా ఫీలవుతున్నాను.

★ నా బాడీని చూస్తోంటే నాకే ముద్దొస్తుంది. అంత లిఫ్టింగ్ బాడీ.

★ నాకు హిట్స్ కంటే ఫ్లాపులే ఎక్కువ. అయినా నేనంటే క్రేజ్ ఇండస్ట్రీలో.

★ 'తేరా మేరా సాత్ రహే'లో నాది చాలెంజింగ్ రోల్.

★ హుస్సేన్‌ని కల్సి కాకా పడుతున్నానేది పచ్చి అబద్ధం. అతన్ని నేనింతవరకూ చూడనేలేదు.

★ నా ఫీల్డంటే నాకెంతో ఇష్టం.

-వినీల

తన ప్లాన్ సక్సెస్ అయితే, ఫైవ్ స్టార్ ఒబెరాయ్‌లో మరోసారి పార్టీ అడిగాడు. ఓకే అన్నాడు శ్రీకాంత్.

★ ★ ★

స్టార్ హాస్పిటల్.

మంచం మీద తెలివిలేకుండా పడివున్నాడు శ్రీకాంత్.

చుట్టూ డ్యాక్టర్స్, నర్సులు.

ఏ నిమిషంలో ఏం వార్త వినవలసి వస్తుందోనని బయట నవ్య, శ్రీకాంత్ తల్లిదండ్రులూ, అన్నదమ్ములూ, వదినలూ, పిల్లలూ... అందరూ ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకొని డ్యాక్టర్ చెప్పే వార్త కోసం చూస్తున్నారు.

నవ్య ఏడుపుకి అంతే లేదు.

పిల్లలు 'బాబాయ్' అంటూ కలవరిస్తున్నారు.

డోర్‌కున్న అద్దంలోంచి ఒకరి తర్వాత మరొకరు చూస్తున్నారు లోపలికి.

అరగంట తర్వాత డ్యాక్టర్ బయటికొచ్చాడు.

అందరూ ఆత్రంగా ఎదురు చూస్తోంటేనే... చెప్పాడు.

"హీ ఈజ్ ఆల్‌రైట్. బట్ రెండు రోజులన్నా అబ్జర్వేషన్‌లో ఉంచాలి" అని చెప్పేసి వెళ్లిపోయాడు.

అసలు సంగతేంటంటే ఆరోజు బ్యాంక్ నుంచి వస్తున్న శ్రీకాంత్‌కి యాక్సిడెంట్ అయింది.

ఎవరో దయదలిచి హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు.

అతని జేబులోవున్న డైరీలో అడ్రస్ చూసి శ్రీకాంత్ ఇంటికి ఫోన్ చేశారు.

ఒంటికి ఏమాత్రం దెబ్బలు తాకకున్నా, తలకి మాత్రం బలమైన దెబ్బ తగిలిందని చెప్పారు డ్యాక్టర్లు. పెద్ద బ్యాండేజ్ వేశారు కూడా.

ఒక్కసారిగా బిలబిలమంటూ లోపలికి వెళ్ళారు అందరూ.

"శ్రీకాంత్... ఒరే... శ్రీకాంత్ ఎలా వున్నావురా! అయినా అంత తొందరగా స్కూటర్ నడపడం ఎందుకురా? నీకేదన్నా అయితే మేమంతా ఏం కావాలిరా..." శ్రీకాంత్ వాళ్ల అమ్మ రాగం అందుకుంది.

శ్రీకాంత్ అతిమెల్లగా కళ్ళు తెరిచాడు.

అతని చూపులు మంచం చుట్టూ వున్న అందరిమీదా.

దూరంగా నవ్య నిలబడి వెక్కి వెక్కి ఏడుస్తోంది.

"న...వ్యా..." నూతిలోనుంచి వచ్చినట్టు వుంది గొంతు.

"అమ్మా! నవ్యా, ఇలా రా! ఇలా వచ్చి కూర్చో..." అంది అనసూయ.

"అమ్మా!..." అన్నాడు శ్రీకాంత్ మెల్లిగా.

"ఎలా వుంది బాబూ ఇప్పుడు..." ఆదుర్దాగా అడిగింది అనసూయ.

"నాకు... నాకిప్పుడేం ఫర్లేదమ్మా... మీరంతా ఇక కంగారు పడనవసరం లేదు" అన్నాడు శ్రీకాంత్ చిన్నగా.

నవ్య వచ్చి అతని పక్కనే నిలబడింది.

శ్రీకాంత్ మెల్లగా నవ్య చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు.

"పిచ్చిపిల్ల. యాక్సిడెంట్ విషయం తెలిసినప్పటి నుంచి వచ్చి మంచినీళ్ళు కూడా ముట్టలేదు, ఎన్ని మొక్కులు మొక్కుకుందో నా కోడలు..." అంటూ చెప్పుకొచ్చింది అనసూయ.

శ్రీకాంత్ 'నిజమా' అన్నట్లు చూశాడు.

నవ్య ఏడుపు ఆపి అవునన్నట్లు తలూపింది.

అందరూ శ్రీకాంత్‌కి గండం గడిచినందుకు హేపీగా ఫీలయ్యారు.

అందరూ గంటసేపు ఉండి వెళ్ళిపోయారు.

శ్రీకాంత్‌ని స్పెషల్ రూమ్‌లోకి షిఫ్ట్‌చేశారు.

"అత్తయ్యా! నేనుంటాలెండి రాత్రికి, మీరు వెళ్ళండి. మళ్ళీ ఉదయాన్నే రండి. మీ ఆరోగ్యం అసలే బాగోలేదు" అంది నవ్య నీరసంగా.

"అబ్బే! నువ్వొక్కర్తివే ఎలా వుంటావే! అసలే పిరికిగొడ్డువి. నేను కూడా తోడుంటాలే. బాబు దేనికైనా పిలిస్తే, ఒక్కర్తివీ వుంటే కష్టం." అంది అనసూయ.

"ఎవరో ఒక్కరే ఇక్కడ వుండాలమ్మా! ఎక్కువమంది పేషెంట్ దగ్గర ఉండకూడదు. ఎవరో ఒకరు ఉండండి" అని హెడ్‌నర్స్ వచ్చి చెప్పి వెళ్ళిపోయింది.

"అయితే, నేను వుంటాలే. నువ్వెళ్ళి... రేపు ఉదయం బాబుకి టిఫిన్ చేసి పట్రా..." అంది అనసూయ.

"వద్దత్తయ్యా! నేనే వుంటాను. నేను ఇంటికి వెళ్ళినా వుండలేనక్కడ. మీరే వెళ్ళండి..." అంటూ బలవంతంగా పంపించింది.

అందరూ వెళ్ళిపోయారు.

నవ్య బడలికగా కుర్చీలో కూర్చొని వెనక్కి వాలింది.

★ ★ ★

మూసుకున్న కనురెప్పల మీద చిన్న ముద్దు.

ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది.

ఎదురుగా శ్రీకాంత్ నవ్వుతూ.

"అరె! ఇదేంటి? అసలే నీరసంగా వున్నారు. పడిపోగలరు." అంది ఆదుర్దాగా.

శ్రీకాంత్ సర్రున తలకు కట్టిన బ్యాండేజ్ విప్పిపడేశాడు.


ఒక్కసారి ఒళ్ళు విరుచుకున్నాడు.

నవ్య అతన్ని ఆశ్చర్యంగా చూస్తోంది.

"మైడియర్ నవ్యా! ఇదే వూళ్ళో వుంటూ హోటల్ రూమ్ తీసుకోవడం కుదరదు. అందుకే మా ఫ్రెండ్ ద్వారా ప్లాన్ వేసి, మనకి ఇలా సెటప్ చేశా...! ఫైవ్‌స్టార్ హాస్పిటల్ ఇది. ఈ రూమ్ రెంట్ ఎంతో తెలుసా? రోజుకి మూడు వేలు. అన్ని ఫెసిలిటీస్ వున్నాయి. ఏసీ రూమ్, బాత్‌టబ్, ఫ్రిజ్... అన్నీ... అన్నీ వున్నాయి. సో, ఇక్కడ మన రొమాన్స్‌కి అడ్డే లేదు. లెటజ్ ఎంజాయ్." అన్నాడు నవ్యని తనమీదకు లాక్కుంటూ.

"ఇదంతా మీ పాడు ప్లానా? ఉదయం నుండి నేనెంత టెన్షన్ పడ్డానో తెలుసా? ఇదా మీ సరదా? నన్నెంత బాధపెట్టారు. ఛీ...ఛీ... నాతో మాట్లాడకండి" అంది కోపంగా.

"సారీ... సారీ... సారీనోయ్! ఏం చెయ్యను. మరో మార్గం కనపడలా! ముందే చెప్తే నువ్వు ఒప్పుకోవు. అందుకే ఇలా... సరే... సరే... డోంట్ వేస్ట్ టైం... కమాన్" అంటూ బాత్రూంలోకి లాగి షవర్ తిప్పి, టబ్‌లోకి తోశాడు.




నవ్య వద్దని వారిస్తున్నా వినకుండా తనూ టబ్‌లోకి రాబోయాడు.

స్ప్లిట్ సెకన్‌లో జారి బాత్రూంలో పడ్డాడు.

కట్ చేస్తే-

కేవలం ఒకే ఒక్కరోజు భార్యతో హాయిగా గడుపుదామనుకున్న శ్రీకాంత్, అదే హాస్పిటల్లో ఎముక విరిగి, కట్టు కట్టించుకుని పది రోజులు బెడ్‌కి అతుక్కుపోయాడు.

పూర్ శ్రీకాంత్.

☆